RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 361 | గురువారం 16 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## ఇరాన్‌తో చర్చలు.. అమెరికా పెట్టిన రెండు షరతులు అవేనా..

ఇస్లామాబాద్ వేదికగా రెండోసారి అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరగబోతున్నాయి. ఆ చర్చలు వారం రోజుల్లోపే ఉండొచ్చని ట్రంప్ తెలిపారు. సరైన వ్యక్తులు వాషింగ్టన్‌ను పిలిచారని, వారు ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని కోరుకుంటున్నారని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, శాంతి చర్చలకు వచ్చే ఇరాన్ నాయకులకు అమెరికా రెండు షరతులు పెట్టింది.

2



2

## కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నాం: ఎంపీ మల్లు రవి

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరుమూ సుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు.



## మాకు రూ.25 లక్షల కోట్లు చెల్లించండి..

### అమెరికాతో చర్చలకు ముందు ఇరాన్ డిమాండ్..

అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 లక్షల కోట్లు) పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు సహాయపడాలని ఇరాన్ కోరుకుంటోంది.

2 లో..

# మనం ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉంది

ఢిల్లీలో మన స్వరాన్ని కాపాడుకోవాలి

డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆలోచనలు స్ఫూర్తిగా తీసుకోవాలి

డీలిమిటేషన్‌పై స్టాలిన్ ట్వీట్..

స్పందించిన సీఎం రేవంత్



వార్త 2లో



డీలిమిటేషన్ బిల్లు ఆమోదానికి కేంద్రం వడి వడిగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణపై మరోసారి రాజకీయంగా వేడి పెరుగుతోంది. దక్షిణ రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు, సమాన న్యాయం సాధించేందుకు అందరం ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉందని తమిళనాడు సీఎం స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు ఒకే స్వరంతో మాట్లాడాలి, ఫెడరలిజం ఆత్మను కాపాడాలని ఈ సందర్భ ంగా ఆయన స్పష్టం చేశారు.

## డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ అసత్య ప్రచారం



## సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే: బీజేపీ ఎంపీ

వార్త 2లో

### రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

2

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. ఇవాళ (బుధవారం) వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. 'సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారు' అని ఆయన మండిపడ్డారు.



### బిజెపి అలా చేస్తే.. కెసిఆర్

## నాయకత్వంలో తిరుగుబాటు చేస్తాం

డీలిమిటేషన్ పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని.. కెసిఆర్ నాయకత్వంలో తిరుగుబాటు మొదలవుతుందని కెటిఆర్ హెచ్చరించారు.కెసిఆర్ ముందుండి ఈ ఉద్యమాన్ని నడుపుతా రని అన్నారు. బుధవారం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. బిజెపి, తెలంగాణకు ఎన్నడూ మంచి చేయదన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ సీట్లు 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెప్తున్నారని.. కానీ బిల్లులో ఆ అంశమే లేదని కెటిఆర్ చెప్పారు. మహిళా రిజర్వేషన్ విషయంలో తాము మద్దతు ఇస్తామని.. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు శాసనసభలో, శాసన మండలిలో తీర్మానం చేసి పంపించామని కెటిఆర్ గుర్తు చేశారు.





2

## పైలెట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సంచలనం

మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

# మాకు రూ.25 లక్షల కోట్లు చెల్లించండి..

## అమెరికాతో చర్చలకు ముందు ఇరాన్ డిమాండ్..

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 లక్షల కోట్లు) పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు సహాయపడాలని ఇరాన్ కోరుకుంటోంది. యుద్ధం కారణంగా దేశంలోని మౌలిక సదుపాయాలు, గృహాలు, రవాణా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ నష్టాన్ని దేశం ఒంటరిగా భరించడం సాధ్యం కాదని, అంతర్జాతీయ స్థాయిలో పరిహారం అవసరమని ఇరాన్ పేర్కొంది. గృహ నిర్మాణాలు, మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసివేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచనా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే నౌకలపై పన్ను విధించడం వంటి చర్యలను కూడా ఇరాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం . కాగా, యుద్ధ సమయంలో ఐదు అరబ్ దేశాలు తమ భూ భాగాన్ని ఉపయోగించేందుకు అమెరికా–ఇజ్రాయెల్ దళాలకు అనుమతి ఇచ్చాయని, ఆ దేశాలు కూడా తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ ఇప్పటికే కోరింది.

# ఇరాన్‌తో చర్చలు.. అమెరికా పెట్టిన రెండు షరతులు అవేనా..

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

ఇస్లామాబాద్ వేదికగా రెండోసారి అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరగబోతున్నాయి. ఆ చర్చలు వారం రోజుల్లోపే ఉండొచ్చని ట్రంప్ తెలిపారు. సరైన వ్యక్తులు వాషింగ్టన్‌ను పిలిచారని, వారు ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని కోరుకుంటున్నారని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, శాంతి చర్చలకు వచ్చే ఇరాన్ నాయకులకు అమెరికా రెండు షరతులు పెట్టింది. ఈ మేరకు అమెరికా దౌత్య వర్గాలను ఉటంకిస్తూ ఇజ్రాయెల్ మీడియాలో ఓ వార్త వచ్చింది. రెండోసారి చర్చల ప్రారంభానికి ముందు అమెరికా రెండు షరతులు పెట్టిందని ఇజ్రాయెల్ వెల్లడించింది. హోర్ముజ్ జలసంధిలో ఎలాంటి ఆంక్షలూ లేకుండా పూర్తిగా తెరవాలనేది మొదటి షరతు. అలాగే, చర్చలకు వచ్చే ఇరాన్ ప్రతినిధులు ఒప్పందంపై నిర్ణయం తీసుకునేందుకు వీలుగా ఐఆర్‌జీసీ నుంచి అనుమతులు తెచ్చుకోవాలనేది రెండో షరతు. ఈ రెండు నిబంధనలకు టెహ్రాన్ అంగీకరిస్తే శాంతి చర్చలకు తాము సిద్ధమని అమెరికా తెలిపినట్టు సదరు మీడియా కథనం పేర్కొంది. శాంతి చర్చలకు సంబంధించి ఇరాన్ పాలకవర్గంలో విభేదాలు తలెత్తినట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఐఆర్‌జీసీ నుంచి వ్యతిరేకత వస్తున్నట్టు సమాచారం. చర్చల సమయంలో అమెరికా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ఇరాన్ ప్రతినిధుల బృందానికి ఐఆర్‌జీసీ అనుమతినివ్వలేదని తెలుస్తోంది. ఐఆర్‌జీసీ తీరు పట్ల ఇరాన్ అధ్యక్షుడు పెజిష్కియాన్ కూడా అసంతృప్తిగా ఉన్నట్టు కూడా సదరు కథనం పేర్కొంది. అందుకే శాంతి చర్చల కోసం ఐఆర్‌జీసీ నుంచి అనుమతి తీసుకురావాలని అమెరికా కోరినట్టు తెలుస్తోంది.

# డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ అసత్య ప్రచారం

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

వరంగల్,

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. ఇవాళ (బుధవారం) వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.

### 2011 జనాభా లెక్కలే ప్రామాణికం

నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. 'సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారు' అని ఆయన మండిపడ్డారు.

### 'హైబ్రిడ్ సిస్టమ్' ఒక వింత ప్రయోగం

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేకూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. 'నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి.' అని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శిం చారు. పునర్విభజన ప్రక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నాం: ఎంపీ మల్లు రవి

న్యూఢిల్లీ,

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరుమూ సుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే కిషన్ రెడ్డికి విలువ లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్‌తో పాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపీ డిమాండ్ చేశారు. భారతదేశం ఐక్యంగా ఉండాలని ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని ఎంపీ గుర్తుచేశారు. భారతదేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీ హెచ్చరించారు. పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామన్నారు. ఇలానే జరిగితే తెలంగాణ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలంటే టూ థర్డ్ మెజారిటీ కావాలని ఎంపీ మల్లు రవి వెల్లడించారు.

# మనం ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉంది

## ఢిల్లీలో మన స్వరాన్ని కాపాడుకోవాలి

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు స్ఫూర్తిగా తీసుకోవాలి

## డీలిమిటేషన్‌పై స్టాలిన్ ట్వీట్.. స్పందించిన సీఎం రేవంత్

హైదరాబాద్/చెన్నై, అన్వేషనేత్రం ప్రతినిధి



డీలిమిటేషన్ బిల్లు ఆమోదానికి కేంద్రం వడి వడిగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణపై మరోసారి రాజకీయంగా వేడి పెరుగుతోంది. దక్షిణ రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు, సమాన న్యాయం సాధించేందుకు అందరం ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉందని తమిళనాడు సీఎం స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు ఒకే స్వరంతో మాట్లాడాలి, ఫెడరలిజం ఆత్మను కాపాడాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సీఎం స్టాలిన్ ట్వీట్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సీఎం స్టాలిన్ విజన్‌ను సీఎం రేవంత్ ప్రశంసించారు. ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి గత ఏడాది చెన్నైలో సమావేశం ఏర్పాటు చేసిన మొదటి నాయకుల్లో స్టాలిన్ ఒకరని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. మన రాజకీయ హక్కులపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా మనం ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో మన స్వరాని కాపాడుకోవాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ ఇద్దరు సీఎంలు పిలుపు నిచ్చారు. నే అంబేద్కర్ సందేశాన్ని గుర్తు చేస్తూ.. కలిసికట్టుగా ముందుకు సాగుదామని వారు స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే: బీజేపీ ఎంపీ

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు.

# పైలెట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సంచలనం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఏడాది దుబాయ్‌లో డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా మరణించిన కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, కేదార్‌కు మధ్య భారీ ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఖ్యంగా రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతా నుంచి కేదార్‌కు రూ.25 లక్షలు బదిలీ అయినట్లు పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ఈ ఆర్థిక లావాదేవీల గురించి రోహిత్ రెడ్డి, రితేష్‌ని ప్రశ్నించగా ఇద్దరూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వారు విచారణకు సహకరించడం లేదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. మరిన్ని విషయాలు రాబట్టడానికి కస్టడీని పొడిగించాల్సిన అవసరం ఉందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు.

# ప్రపంచంలో ఎక్కడా లేని పాలసీని రేవంత్ ప్రతిపాదించారు: ఏలేటి

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని రాష్ట్ర బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళ రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగాలనే కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టాలు చేసిందన్నారు. "1972లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల ఎపికి ఒక లోక్‌సభ సీటు తగ్గింది. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. సీట్లు పెంచి మహిళ రిజర్వేషన్లు అమలు చేస్తే 270కి పైగా సీట్లు వస్తాయి. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా హైబ్రిడ్ పాలసీని సిఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు" అని ఏలేటి విమర్శించారు.

# ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు తగ్గుముఖం...

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## అంతర్జాతీయ పరిణామాలతో మార్కెట్లలో జోష్

## 1,264 పాయింట్ల లాభంతో 78,111 వద్ద ముగిసిన సెన్సెక్స్

## 388 పాయింట్లు పెరిగి 24,231 వద్ద స్థిరపడిన నిఫ్టీ

## మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కనిపించిన కొనుగోళ్ల ఉత్సాహం

## బలపడిన రూపాయి, తగ్గుముఖం పట్టిన ముడిచమురు ధరలు

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ఇరాన్‌తో వివాదం ముగింపు దశకు వస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడంతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. దీంతో మార్కెట్లో కొనుగోళ్ల జోరు కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,264



పాయింట్లు లాభపడి 78,111.24 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.65 పాయింట్లు పెరిగి 24,231.30 వద్ద ముగిసింది. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో ఇన్వెస్టర్ల సంపద రూ.10 లక్షల కోట్ల మేర పెరిగింది. ఈ ర్యాలీ కేవలం హెవీవెయిట్ షేర్లకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ప్రధాన సూచీలను మించి రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 2.20 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 2.35 శాతం మేర లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, నిర్మాణ రంగ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీ, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీ మాత్రం వెనుకబడింది. సాంకేతిక విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 24,300–24,400 స్థాయిలు కీలక నిరోధక జోన్‌గా ఉన్నాయి. ఈ స్థాయిని నిఫ్టీ బలంగా దాటితే 24,800–25,000 వైపు ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిందకు వస్తే, 24,000 వద్ద తక్షణ మద్దతు ఉండగా, 23,900–23,800 మధ్య బలమైన మద్దతు లభించవచ్చని తెలిపారు. మరోవైపు, అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో రూపాయి కూడా బలపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.36 వద్ద ట్రేడ్ అయింది. గత రెండు రోజులుగా ముడిచమురు ధరలు తగ్గడం రూపాయికి కలిసివచ్చింది. బ్యారెల్ ధర 94–95 డాలర్ల శ్రేణికి దిగిరావడంతో భారత్ దిగుమతుల బిల్లుపై ఒత్తిడి తగ్గింది.

# వరుణ్ తేజ్‌కు తీవ్ర గాయం.. విజయవంతంగా ముగిసిన సర్జరీ

టాలీవుడ్ యువ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ గాయపడ్డారు. తన రాబోయే చిత్రం 'బరి' కోసం సిద్ధమవుతున్న సమయంలో ఆయన ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో వరుణ్ మోకాలికి తీవ్ర ఫ్రాక్చర్ కావడంతో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయాన్ని వరుణ్ తేజ్ సోదరి, నటి, నిర్మాత నిహారిక కొణిదెల ఒక ప్రకటన ద్వారా అధికారికంగా వెల్లడించారు. "మా అన్నయ్య వరుణ్ తేజ్, 'బరి' సినిమా కోసం వాలీబాల్ ప్రాక్టీస్ చేస్తుండగా మోకాలికి తీవ్ర గాయమైంది. ఆయనకు సర్జరీ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారు" అని ఆమె పేర్కొన్నారు. వరుణ్ తేజ్ త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి వస్తారని ఆశిస్తున్నామని నిహారిక తెలిపారు. ఈ సమయంలో అభిమానులు, శ్రేయోభిలాషులు చూపిస్తున్న ప్రేమకు, మద్దతుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వార్త తెలియడంతో వరుణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

## అంగన్ వాడి టిచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణి చేసిన గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య గారు.





అన్వేషనేత్రం ప్రతినిధి

బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఐసిడిఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే గారు ముఖ్యఅతిథిగా హాజరు..... లిపిల్లలకు పోషక ఆహారం అందించడంలో మంచి గుణాలు అలవర్చడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమైనది-ఎమ్మెల్యే కనకయ్య గారు... లిపిల్లలకు గర్భిణీలకు పోషకాహారం అందించడం ప్రతి పని పారదర్శకంగా నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందించడం శుభ పరిణామం.... ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క గారి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీలు అని బలోపేతం అవుతున్నాయి.... రాష్ట్రంలో ఉన్న ప్రతి పిల్లవాడు బడిబాట పట్టాలన్న దానికి మూల కారణం అంగన్వాడీ టీచర్లు... లిఅంగన్వాడి టీచర్ల సమస్యలు అన్ని కుడా ప్రజా ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి త్వరితగతిన వారి సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతాయి గర్భిణీలకు పిల్లలకు పోషకాహారాలు సక్రమంగా అందించి పారదర్శకత పాటించి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనసారా ఆకాంక్షిస్తున్నా.... తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు అందిస్తున్న స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మండలం అంగన్వాడీ టీచర్లకు బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఐసిడిఎస్ భవన్ లో సిడిపిఓ అరుణ కుమారి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ టీచర్లకు స్మార్ట ఫోన్లను పంపిణీ చేసిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య గారు... వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బానోత్ రాంబాబు గారు....

ఇల్లందు మున్సిపాలిటి చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ గారు...

వైస్ చైర్మన్ పెండెల రాజు గారు

ఇల్లందు మండలం గౌరవ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు స్థానిక సర్పంచ్ పాయం స్వాతి,ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు,ఇల్లందు మున్సిపాలిటి కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి,మిట్టపల్లి సర్పంచ్ గుగులోతు నాగార్జున్,నాయకులు బోళ్ళ సూర్యం,తాటి భిక్షం,స్థానిక ఉప సర్పంచ్ ఈశ్వరమ్మ,వార్డు మెంబర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

# రోడ్డు భద్రత నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు










## నిదానంగా వాహనాలు నడపాలి- సీఐ నాగభూషణరావు

మిర్యాలగూడ, అన్వేషనేత్రం ఏప్రిల్ 15:

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక,ఎరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణ పరిధిలోని శాస్త్ర హై స్కూల్ నందు పిల్లలకు రోడ్డు భద్రత నియమాలు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పట్టణ 1 టౌన్ సిఐ నాగభూషణరావు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు.రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి కూడా మరణించకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు.ప్రిన్సిపల్ పాశం సింధురెడ్డి మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు, హెల్మెట్ ధరించటం ,బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి, పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్,కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి,ప్రిన్సిపల్ పాశం సింధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరుణ్ తేజ్‌కు తీవ్ర గాయం.. విజయవంతంగా ముగిసిన సర్జరీ

టాలీవుడ్ యువ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ గాయపడ్డారు. తన రాబోయే చిత్రం 'బరి' కోసం సిద్ధమవుతున్న సమయంలో ఆయన ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో వరుణ్ మోకాలికి తీవ్ర ఫ్రాక్చర్ కావడంతో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ విషయాన్ని వరుణ్ తేజ్ సోదరి, నటి, నిర్మాత నిహారిక కొణిదెల ఒక ప్రకటన ద్వారా అధికారికంగా వెల్లడించారు. "మా అన్నయ్య వరుణ్ తేజ్, 'బరి' సినిమా కోసం వాలీబాల్ ప్రాక్టీస్ చేస్తుండగా మోకాలికి తీవ్ర గాయమైంది. ఆయనకు సర్జరీ విజయవంతంగా పూర్తయింది.

## పోలీస్ స్టేషన్ కు చేరిన ఓపెన్ పరీక్ష ప్రశ్నాపత్రాలు

మిర్యాలగూడ,అన్వేషనేత్రం ఏప్రిల్ 15:

ఈనెల 20వ తారీకు నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి,ఇంటర్ ప్రశ్నాపత్రాలు బుధవారం టౌన్ టు పోలీస్ స్టేషన్ మిర్యాలగూడ నందు పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య, నెహ్రూ ల ఆధ్వర్యంలో చీఫ్ సూపరిండెంట్,డిపార్ట్మెంటల్ అధికారుల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి సీలువేయనైనది.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులు ఏలేటి వినోద్ కుమార్,బండ వెంకటరెడ్డి, అశోక్ కుమార్,కృష్ణ కాంత్, వెంకన్న, అమరేందర్ రెడ్డి,కర్నాటి శ్రీనివాస్, బొడ్డు సైదులు,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి

**మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్**

**రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న-డిజిపి శివదర్ రెడ్డి**

**2000 మందికి హెల్మెట్ల పంపిణీ-ప్రభుత్వ విప్ వేముల వీరేశం**

**నల్లగొండ అన్వేషనేత్రం,ఏప్రిల్ 15:**

**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా " అర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి..**


అర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి నల్లగొండ జిల్లాలో పర్యటించారు.ఈ కార్యక్రమం లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు వద్ద నేషనల్ హైవే-65 పై "నీ వాహనం వేగంగా వెళ్తుంది.. కానీ నీ జీవితం ఆగిపోతుంది" అనే హెచ్చరిక నినాదంతో ప్రమాదానికి గురైన కారును ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక హోర్డింగ్‌ను తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి డిఐజి ఎల్.ఎస్. చౌహన్, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రారంభించారు.అనంతరం పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణ పరిధిలోని నారాయణ హై స్కూల్ ను సందర్శించి పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారాలని సూచించారు.

అనంతరం నకిరేకల్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్సీ డ ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, డైరీ ఫామ్ చైర్మెన్ గుత్త అమిత్ రెడ్డి, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,మందుల శ్యాముల్, తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, జోగులాంబ గద్వాల్ రేంజ్ డిఐజి ఎల్.హెచ్. చౌహన్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని చెప్పారు. వాహనాలపై వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించాలని అన్నారు. పోలీసు అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారులు ,ఇతర రహదారులపై అతివేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టి సారించాలని, ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పిస్తే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు.రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకించి రహదారి భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదని, పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరానికి 800 మంది హత్యలకు గురై చనిపోతుండగా ,రోడ్డు ప్రమాదాలలో 7500 మంది చనిపోతున్నారన్నారు.

నల్గొండ జిల్లాలో హత్యల కారణంగా 24 మంది చనిపోతే రోడ్ యాక్సిడెంట్లలో 325 మంది చనిపోతున్నారని, సూర్యాపేట జిల్లాలో హత్యల కారణంగా 25 మంది, రోడ్డు ప్రమాదాలలో 230 మంది గత సంవత్సరం చనిపోయినట్లు ఆయన గణాంకాలు వివరించారు.అన్ని శాఖల సమన్వయంతో వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందని,ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని, అధికారులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ,ఫోర్ వీలర్ పై వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం వెనక కూర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. రహదారుల పై చనిపోయిన వారిలో 65 శాతం కాలినడకన వెళ్లేవారు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారే చనిపోతున్నారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , హెల్మెట్ ధరించాలని ఎవరు వాహనదారునికి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉన్నందున రోడ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళన ఉందని ,రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్,ఆ లైవ్ గొప్ప కార్యక్రమం అని అన్నారు.రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవంతం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుండి 18



వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపట్టామని, హెల్మెట్ లేని వారు తప్పకుండా హెల్మెట్ కొనుక్కుని ధరించి వాహనాలు నడపాలని, జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తామని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉందని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీసులు తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2024 సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 390 మంది చనిపోతే, గత సంవత్సరం 347 మంది చనిపోయారని తెలిపారు.ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, పరిసరాలను గమనిస్తూ వాహనం నడపడం చాలా ముఖ్యమని, "నాకు డ్రైవింగ్ తెలుసు" అనే నిర్లక్ష్య భావన ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు.రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు ,తదితరులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ధరించడం, అతివేగం తగ్గించడం, మద్యం సేవించి వాహనం నడపకుండా ఉండడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం



జాతీయ స్వాతంత్ర్య పోరాట కాలంలోనూ, ఆ తరువాత ఎమర్జెన్సీలోనూ, ఆ మాటకొస్తే దేశానికి ముప్పు వచ్చిన ప్రతి సందర్భంలోనూ కీలకమైన ప్రజా ఉద్యమాలకు వేదికైన ప్రాంతం బీహార్! దేశానికి కష్టకాలంలో ఐక్యంగా అండగా నిలబడటంతో పాటు పలు మార్లు దేశానికి అవసరమైన రాజకీయ చైతన్యాన్ని బీహార్ ప్రజలు ప్రదర్శించారు. ఆ బీహార్‌లోనే ప్రస్తుతం ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం సాగుతోంది. ఇండియా బ్లాక్ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'కు ప్రజల నుండి లభించిన విశేషమైన మద్దతే దీనికి నిదర్శనం. 25 జిల్లాల్లో 1300 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో ఇండియా బ్లాక్ పార్టీలు, బీహార్‌లో ఉన్న అనేక ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపడంతో పాటు, అన్ని విధాలా సహకరించాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రజలు ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ముగింపు సభలో రెండు లక్షలకుపైగా ప్రజలు పాల్గొన్నారని అంచనా! అనేక చారిత్రాత్మక సంఘటనలకు వేదికైన గాంధీ మైదాన్‌లో ఈ సభ జరిగింది. సభకు హాజరైన వారు తమ ఓటు హక్కును హరిస్తున్న మోడీ ప్రభుత్వంపై ఆగ్రహంతో చేసిన నినాదాలు బీహార్ అంతా మారుమోగాయి. 'ఓటు హక్కు మా స్వంతం. దాన్ని దోచుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించం' అన్న గట్టి హెచ్చరికను ఈ సభ ద్వారా సాధారణ ప్రజానీకం కేంద్ర ప్రభుత్వానికి చేసింది. ఇప్పటి వరకు బిజెపి-జెడియు ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతను చూసీ చూడనట్టు ఊరుకున్న కొన్ని మీడియా సంస్థలు కూడా 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు తర్వాత తమ వైఖరిని మార్చుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా ముగింపు సభ తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధోరణులు ఇదే మాదిరి కొనసాగితే వాటి పునాదులు కదులుతాయన్న సంకేతాలు మీడియా విశ్లేషణల్లో వెలువడుతుండటం గమనార్హం.

నిజానికి, బీహార్‌లో అధికార భాగస్వామిగా కొనసాగడానికి బిజెపి ఎన్నో టక్కుటమార విద్యలను ప్రదర్శించింది. అనైతిక మార్గాలను అనుసరించింది. తీవ్ర హిందుత్వ విధానాలతో ప్రజలను నిట్టనిలువునా చీల్చడానికి ప్రయత్నించింది. పహల్గాం ఉగ్రదాడిని కూడా ఎన్నికల రాజకీయాలకు ప్రధాని మోడీ వాడుకున్న తీరు ప్రస్తుతం బీహార్‌లో చర్చనీయాంశమైంది. ఇంత చేసినా అధికారంలో ఎక్కువ కాలం కొనసాగలేమన్న భావనతోనే ఓట్ల కుంభకోణానికి బిజెపి తెర తీసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుని, మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మహిళలు వీరందరికీ ఓటు హక్కు నిరాకరించడం. అధికార కూటమి అనుచరులు ఇష్టానుసారంగా ఓటు వేసేలా అనుమతిస్తూ తీసుకున్న పలు చర్యలు ఒక దాని తరువాత ఒకటిగా వెలుగులోకి వస్తున్నాయి. వెలుగులోకి వస్తున్న అంశాలకు తగిన విధంగా స్పందించి, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి నేతల భాషలోనే ప్రతిపక్షాలపై దాడి చేయడం చర్చనీయమవుతోంది. బీహార్ నమూనాలోనే ఇతర రాష్ట్రాలలో కూడా ఓటర్ల జాబితా సవరణకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టడంతో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్న అభిప్రాయం రోజురోజుకు బలపడుతోంది. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా కదలాలన్న ప్రతిపక్ష విజ్ఞప్తికి ప్రజల నుండి సానుకూల స్పందన లభిస్తోంది. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభ జరిగిన తీరే దీనికి నిదర్శనం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, బీహార్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్‌ల ఆధ్వర్యంలో సాగిన యాత్రకు వామపక్షాలు గట్టి మద్దతు ప్రకటించాయి. ఆ పార్టీల రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు ఈ యాత్రలో భాగస్వాములయ్యారు. ముగింపు సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబి హాజరయ్యారు. స్వతంత్ర భారత దేశంలో ఎన్నికల సంఘం యొక్క విశ్వసనీయత ఇంతగా గతంలో ఎప్పుడూ ప్రశ్నార్థకం కాలేదు. బిజెపి ఆదేశాలను అమలు చేసే ఆయుధంగా ఎన్నికల సంఘం మారిపోవడాన్ని దేశ ప్రజానీకం ఎన్నటికీ అంగీకరించరు. ఓటు దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరగబోయే ఆందోళనలకు బీహార్‌లో జరిగిన యాత్ర కేవలం ఆరంభం మాత్రమే!

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హెూండా షోరూంలో ఇటీవల హెూండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %‌% యువతకు నచ్చే విధంగా హెూండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హెూండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున



మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హెూండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హెూండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హెూండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

## వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# పేద ఆటో కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన హెచ్.ఆర్. మోహన్ గారు -- మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

నిన్న జరిగిన ఒక హృదయ విదారక ఘటన సమాజాన్ని కదిలించింది. శ్రీనివాస్ గౌడ్ అనే ఆటో రిక్షా కార్మికుడు తన కుటుంబాన్ని పోషించేందుకు రోజూ కష్టపడి పనిచేసే సాధారణ కార్మికుడు.





అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన ఆయనను కుటుంబ సభ్యులు ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే దురదృష్టవశాత్తూ, హార్ట్ ఎటాక్ కారణంగా ఆయన మృతి చెందారు, ఇక్కడి నుంచే అసలు బాధాకర పరిస్థితి ప్రారంభమైంది. ఆసుపత్రి యాజమాన్యం ఇప్పటికే రూ. 3 లక్షలు చెల్లించినప్పటికీ, మిగిలిన రూ. 4 లక్షల బకాయి చెల్లించకపోతే మృతదేహాన్ని ఇవ్వబోమని స్పష్టంగా చెప్పింది. ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీనివాస్ గౌడ్ గారి కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దే వేడుకుంటూ, కన్నీరు పెట్టుకుంటూ, ఆవేదనతో నిలిచిపోయారు. వారి బాధను చూసి కూడా ఎవరూ స్పందించని పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని ఆటో కార్మికులు వెంటనే హెచ్.ఆర్. మోహన్ గారి దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే హెచ్.ఆర్. మోహన్ గారు ఆసుపత్రికి చేరుకుని, యాజమాన్యంతో కఠినంగా మాట్లాడి, మానవత్వాన్ని గుర్తు చేశారు. ఆయన చొరవతో ఆసుపత్రి యాజమాన్యం వెనక్కి తగ్గి, ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించింది. ఈ సందర్భంలో హెచ్.ఆర్. మోహన్ గారు కేవలం మృతదేహాన్ని అప్పగింపజేయడమే కాకుండా, ఆ బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం నింపి, "మీ కుటుంబానికి నేను అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. ఆయన చర్యలు బాధలో ఉన్న కుటుంబానికి గొప్ప మానసిక బలాన్ని ఇచ్చాయి. ఈ ఘటనపై ఆటో రిక్షా కార్మికులు, కార్మిక సంఘాలు, మరియు శ్రీనివాస్ గౌడ్ గారి కుటుంబ సభ్యులు హెచ్.ఆర్. మోహన్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేదల పక్షాన నిలబడే నాయకత్వం ఎలా ఉండాలో ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది. ఇట్టి కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గడ్డం శ్రీనివాస్ ఎండి సాదిక్ మరియు కాంగ్రెస్ నాయకులు ఎస్కే ఖయ్యూం ఆటో కార్మికులు కుమార్ మరియు ఇతరులు పాల్గొన్నారు
మానవత్వం డబ్బుకంటే గొప్పది అని నిరూపించిన హెచ్.ఆర్. మోహన్ గారికి జైభీమ్!



మిర్యాలగూడ పురపాలక కార్యాలయంలో నూతన పురపాలక సంఘం వైస్ చైర్మన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ గారి దంపతులు, పురపాలక సంఘం చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ గుడి పాటి సైదులు , గౌరవ కౌన్సిలర్లు మరియు మిత్రులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న రాచమల్ల జగన్మోహన్

### అంబేద్కర్ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో ఘన సత్కారం

### లిదళిత రత్న అవార్డు... సేవకు కొత్త బాధ్యత:రాచమళ్ళ జగన్మోహన్

### అంబేద్కర్ ఆశయాలే నా దారి బడుగు వర్గాల కోసం పోరాటం కొనసాగుతుందిలి

### సేవలో మరింత దూకుడు చూపిస్తా నాపై నమ్మకానికి కృతజ్ఞతలు

హైదరాబాద్,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శంషాబాద్‌కు చెందిన



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ రాచమల్ల జగన్మోహన్‌కు ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్, కో–కన్వీనర్ శివకుమార్ తమ బృందంతో కలిసి ఈ అవార్డును అందజేశారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో సేవలందిస్తున్నందుకు గాను రాచమల్ల జగన్మోహన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న జగన్మోహన్ సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే తపనతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారరాచమల్ల జగన్మోహన్ మాట్లాడుతూఅవార్డు అందుకున్న అనంతరం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని తెలిపారు.

# "రహదారి భద్రతా ప్రతిజ్ఞ"




**హనుమాండ్ల తిరుపతి రెడ్డి** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్--తొర్రూరు

"నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నా.."

మీ
హనుమాండ్ల తిరుపతి రెడ్డి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ – తొర్రూరు.

# మిర్యాలగూడ పురపాలక సంఘం లో వైస్ చైర్మన్ కార్యాలయం..ఇది ఒక ప్రారంభం మాత్రమే...

భవిష్యత్తులో ఇది ఒక మంచి పరిపాటి కావాలి..
ఎమ్మెల్యే దీ= గార్కి కృతజ్ఞతలు



పురపాలక సంఘం వైస్ చైర్మన్ గారికి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమైన విషయం. ఇది కేవలం ఒక గది ఏర్పాటు కాదు -- ప్రజాప్రతినిధుల పాత్రను గౌరవించడం అనే సందేశం. ఎవరు ఏమనుకున్నా, ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవస్థలు బలపడాలి. వైస్ చైర్మన్‌కు కార్యాలయం ఉండటం వల్ల ప్రజల సమస్యలను స్వీకరించడం, పరిష్కారాలపై దృష్టి పెట్టడం మరింత సులభమవుతుంది. గ్రామపంచాయతీలో సర్పంచ్‌కు ఉన్న విధంగా, ఉపసర్పంచ్‌కు కూడా కార్యాలయం ఉండాలి. అదే విధంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు కూడా ప్రజల మధ్య పనిచేసే కీలక ప్రతినిధులు -- వారికి కూడా తగిన స్థానం, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యం బలపడాలంటే కేవలం ఎన్నికలు సరిపోవు... ప్రజాప్రతినిధులకు పనిచేసే వేదికలు, వనరులు ఉండాలి. కాబట్టి ప్రభుత్వం ఈ దిశగా సమగ్ర విధానం తీసుకుని, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులకు అవసరమైన కార్యాలయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి.

గుడిపాటి సైదులు బాబు



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న వారి విగ్రహం వద్ద మాచర్ల సైదులు మాదిగ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించిన.. ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే గౌరవ. శ్రీ వేముల వీరేశం అన్నగారు.
మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చెవుగోనిరజిత శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల శంబయ్య,పట్టణజ× . హరిబాబు గార్లు ,దళిత సంఘాల నాయకులు,నకిరేకల్ కౌన్సిలర్లు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు
మీ
మాచర్ల సైదులు మాదిగ
అంబేద్కర్ జగ్జీవన్ రామ్ గార్ల ఉత్సవ కమిటీ చైర్మన్



# వడదెబ్బ బాధితులకు సత్వరమే చికిత్స

### ప్రతి హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఒక బృందం

### ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

### వేసవి నేపథ్యంలో హాస్పిటళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు

### అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల ఏర్పాటు

### అన్ని వార్డులు, వెయిటింగ్ ఏరియాలో మంచినీటి సౌకర్యం

### అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లలో తాగు నీటి సౌకర్యం, అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు హాస్పిటళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఉన్నతాధికారులతో మంత్రి బుధవారం సమీక్ష చేశారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ, డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎండా కాలం నేపథ్యంలో వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు తీసుకుంటున్న చర్యలను, హాస్పిటళ్లలో అవుట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ల కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. వడ దెబ్బ బాధితులకు తక్షణమే చికిత్స అందించేందుకు అన్ని హాస్పిటల్స్‌లో ఇప్పటికే ఏర్పాట్లు చేశామని, అవసరమైన మెడిసిన్, ఓఆర్ఎస్ వంటివి అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు, వారి అటెండెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి తాగు నీరు అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. పెద్ద హాస్పిటల్స్‌లో ప్రతి బ్లాక్‌లో, ప్రతి ఫ్లోర్‌లో డ్రింకింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ ఆవరణలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నందున ఉక్కపోత సమస్య ఎక్కువ అవుతున్నదని, ఈ నేపథ్యంలో అవుట్ పేషెంట్లకు, ఇన్‌పేషెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి, డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐసీయూలు, అవసరమైన ఇతర వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు రిపేర్ ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలన్నారు.

## అవగాహనతోనే నివారణ సాధ్యం

వడ దెబ్బ నివారణ కోసం తీసుకుంటున్న చర్యలపై మంత్రి ఆరా తీశారు. వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్, బస్ స్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాలను ఎంపిక చేసుకుని అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. సామాజిక మాద్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన కంటెంట్‌ను రూపొందించి, ప్రజలకు చేరవేయాలన్నారు. ప్రతి సంవత్సరం ఉపాధి హామి కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కార్మికులు వడ దెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని అవగాహన కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. పట్టణాల్లో ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఇతర గిగ్ వర్కర్లకు వడ దెబ్బపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.

## ఎమర్జన్సీలో డెడికేటెడ్ టీమ్ ఉండాలి:

వడ దెబ్బతో అనారోగ్యం పాలైన వారికి చికిత్స అందించేందుకు ఒక బృందాన్ని హాస్పిటల్ ఎమర్జన్సీ ఏరియాలో సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు. పేషెంట్ వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించేలా ఈ బృందంలోని సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైన మెడిసిన్ కూడా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

## జనరేటర్లు సిద్ధంగా ఉండాలి

వేసవి కాలంలో గాలిదుమారాలు, ఈదురు గాలులు, అకాల వర్షాల వలన విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉంటుందని, ఇలాంటి సమయాల్లో పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా వెంటనే జనరేటర్లు ఆన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాదాపు అన్ని హాస్పిటల్స్‌లో జనరేటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. అయితే, వెంటనే వాటి పనితీరును పరిశీలించాలని, అవసరమైన చోట రిపేర్లు, మెయింటనన్స్ చేయించాలని మంత్రి ఆదేశించారు.

## అగ్ని ప్రమాదాల ముప్పు

వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు. అన్ని హాస్పిటల్స్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ఈ నేపథ్యంలో అన్ని హాస్పిటల్స్‌లో పవర్ కేబుల్స్‌ను వెంటనే చెక్ చేయించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట పాత వైర్ల స్థానంలో, కొత్త వైరింగ్ చేయించాలని సూచించారు. హాస్పిటళ్ల లోపల, బయట గుట్కా నమలడం, స్మోకింగ్, డ్రింకింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని మంత్రి ఆదేశించారు. అన్ని హాస్పిటల్స్‌లో ఫైర్ అలార్మ్, స్మోక్ డిటెక్టర్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. మంటలను ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో? చూడాలని.. వాటి ఎక్స్‌పైరీ గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆదేశించారు. మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై హాస్పిటల్ సిబ్బంది, సెక్యూరిటీకి మరోసారి శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమీపంలోని ఫైర్ స్టేషన్ అధికారులతో, హాస్పిటల్ అధికారులు సమన్వయం చేసుకోవాలని, ఫైర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## బాధితులకు అండగా ఉండండి..

## ప్రజలకు మంత్రి విజ్ఞప్తి:

ఎండలు ముదురుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణుల విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లినప్పుడు ఎండదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగు నీరు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని, ఎక్కువసేపు ఎండలో ఉండకూడదని సూచించారు. ఒకవేళ ఏదైనా ఇబ్బంది కలిగితే తక్షణమే సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలన్నారు. తమ చుట్టూ ఉన్నవారిలో ఎవరికైనా వడ దెబ్బ తగిలితే, వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు బాధితున్ని తరలించాలని, 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేయాలని మంత్రి ప్రజలను కోరారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్య









నకిరేకల్ పట్టణం :-అన్వేషనేత్రం ప్రతినిధి

నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత--శ్రీనివాస్ గారు, మండల విద్యాధికారి మేకల నాగయ్య గారు, స్థానిక కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు టీచర్లు విద్యార్థినివిద్యార్థులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నాయని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం కూడా అందిస్తున్నామని నేకిరేకల్ నియోజకవర్గంలో ఒక పబ్లిక్ స్కూల్ కూడ ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నది అది కూడ ఈగ్లానీ హైస్కూల్ కావచ్చు తల్లిదండ్రుల మీ ఎలాంటి భారం పడకుండా పిల్లలకు నాణ్యమైన విద్యా నాణ్యమైన పోషకాహారం అందించే దిశగా మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాక్యాబినేట్ ల సహకారంతోమా కాంగ్రెస్ .ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని నకేరెకల్ సశానసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం తెలిపారు.





నకిరేకల్ నియోజకవర్గం :-

1).చిట్యాల పట్టణానికి చెందిన ఆగు నర్సింహ కుమార్తె వివాహా నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన.,

2).కట్టంగూర్ పట్టణానికి చెందిన మాతంగి శంకర్ కుమారై - కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించి.,

3).శాలిగౌరారం మండలం చిత్తలూర్ గ్రామానికి దాసరి అబ్రహం కుమారుడి వివాహ రిసెప్షన్ కి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



# రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమం



నల్గొండ జిల్లా :-అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని నారాయణ హై స్కూల్ నందు విధ్యార్థులకు రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమం నిర్వహించి., అనంతరం పట్టణంలోని మినీ స్టేడియం నందు నిర్వహించిన "ూ==×ఎజు - ూూ×ఎజు" కార్యక్రమంలో పాల్గొన్న,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు గారు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు, డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గారు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గారు, సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు, రాంరెడ్డి స్వరోతం రెడ్డి గారు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ :-దాదాపు 75 కిలోమీటర్ల విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి నకిరేకల్ నియోజకవర్గంలో ఉంది. రోడ్డు ప్రమాదంలో ఒకరు చనిపోయి డెడ్బాడీ హాస్పిటల్ చేరేలోపు మరో యాక్సిడెంట్ అవుతుంది. కాబట్టి రోడ్డు ప్రయాణం అనేది చాలా జాగ్రత్తగా నియమ నిబంధనలు పాటిస్తూ చేస్తే ఏ సమస్య ఉండదు. లేకుంటే మన కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంది.ూ==×ఎజు-ూూ×ఎజు గొప్ప కార్యక్రమం. నా నియోజకవర్గం నకిరేకల్లో ఈ అవగాహన కార్యక్రమానికి అవకాశం ఇచ్చిన డీజీపీ గారికి కృతజ్ఞతలు.డీజీపీ శివధర్ రెడ్డి గారు మాట్లాడుతూ:-ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా, ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా అవగాహన తీసుకురావాలనే ఉద్దేశంతోనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు.రోడ్డు మీద జరిగే ప్రమాదాల్లో 70% టూ వీలర్స్ ప్రమాదాలే జరుగుతున్నాయి. కాబట్టి టూ వీలర్స్ మీద ప్రయాణం చేసేవారు హెల్మెట్ తప్పకుండా ధరించాలి. రోడ్డు మీద చాలా జాగ్రత్తగా ప్రయాణించాలి.కార్లల్లో ప్రయాణించే వాళ్ళు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకుంటే మన ప్రాణాలు కాపాడుకోవచ్చు. రోడ్డు ప్రయాణంలో పరిసరాల మీద దృష్టి పెట్టి ప్రయాణం చేయాలి. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ :- ప్రజలను రోడ్డు ప్రమాదాల మీద అవగాహన పరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ూ==×ఎజు-ూూ×ఎజు కార్యక్రమం తీసుకోవడం జరిగింది. రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకొని ప్రయాణం చేయాలి. మన కుటుంబాల బాధ్యత మనమీదనే ఉంటుంది. మనకేమైన జరిగితే మన కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది కాబట్టి చాలా జాగ్రత్తగా రోడ్డు ప్రయాణం చేయాలి.నకిరేకల్ నియోజకవర్గంలో హైవే పైన గ్రామాల వద్ద బ్రిడ్జిల నిర్మాణం చేపడుతాం. హై స్పీడ్గా వెహికల్ నడపవద్దు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంట్ ఇస్తున్నారు.మీ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు సహకారం ఉంటుంది. మీ ఎమ్మెల్యే వీరేశం నాకు మంచి మిత్రుడు.మంచి నాయకుడు నకేరెకల్ నియోజకవర్గ అభివృద్ధి లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో మా క్యాబినేట్ మంత్రుల తోడుపాటు ఉంటుందని తెలియజెస్తున్న జయ్ తెలంగాణ
జేయ్ కాంగ్రెస్













## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా పని చేస్తాం

### - సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సంపూర్ణం

### - పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించిన పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జ వీరయ్యయాదవ్

సూర్యాపేట, ఏప్రిల్ 18:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు సరైన ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ పని చేస్తుందని సూర్యాపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జ వీరయ్యయాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆయా జర్నలిస్టు సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి నూతన కమిటీని ఎన్నిక చేసి మాట్లాడారు. యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం నూతన కమిటీ వేసుకునేందుకు ముందుకు వచ్చిన జర్నలిస్టులందరికి అభినందనలు తెలిపారు. సూర్యాపేట ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు జరిగినప్పటికి భవన నిర్మాణం చేసుకోలేకపోవడం బాధకరమన్నారు. తద్వారా జర్నలిస్టులకు సరైన గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రస్తుతం ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అందరిని కలుపుకొని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పాటుపడుతుందన్నారు. ప్రతి జర్నలిస్టు నూతన కార్యవర్గానికి సహకరించి జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంతో పాటు నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా చలసాని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాస రావు, అధ్యక్షులుగా వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు, కోశధికారిగా తల్లాడ చందన్, గౌరవ సలహాదారులుగా మిక్కిలినేని శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, గుండా శ్రీనివాస్ గుప్తా, తోట నర్సయ్య, వర్థిల్లి అరుణ క్రిష్ణ, బంటు క్రిష్ణ, చల్లా చంద్రశేకర్, రాపర్తి మహేష్, ప్రచార కార్యదర్శిగా ఉటూకూరి రవిందర్, ఉపాధ్యక్షులుగా సుంకరబోయిన వెంకటయ్య, పెద్దింటి శ్యాంసుందర్రెడ్డి, చౌగాని నరేందర్, మదూరి బ్రహ్మచారి, దేవరగట్ల సతీష్, పులుసు నాగరాజు, గుడిపూడి రామక్రిష్ణ, ఉయ్యాల నర్సయ్య, ఖలీల్, మామిడి శ్రావణ్, బొడ్డు నాగరాజు, వేల్పుల ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా కందుకూరి యాదగిరి, అమరగాని నాగేందర్,



మాదగాని వేణు, కందుల నాగరాజు, ఎరుకల సైదులు, బుక్క ఉపేందర్, పెనుగొండ మల్లికార్జున్, మామిడి శంకర్, పడిసిరి వెంకట్, దుర్గం బాలు, సంయుక్త కార్యదర్శులుగా బచ్చు పురుషోత్తం, షేక్ రషీద్, మాదవ్, కొండ్లి క్రిష్ణయ్య, పుట్ట రాంబాబు, బచ్చలకూరి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా లింగాల సాయి, కంచర్ల సురేందర్, జంపాల ఉపేందర్, దుస్య చంద్రశేఖర్, గిరిష్ కుమార్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్, గునగంటి సురేష్, బుక్క రాంబాబు, ఉట్కూరి రవిందర్, జర్నలిస్టు సంఘాల నాయకులు మిక్కిలినేని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి తోపాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

### ప్రజలకు విద్య వైద్యం అందించేందుకు కృషి

### ప్రజలందరి ఆరోగ్యంగా ఉండేందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చొరవ...

### ఎమ్మెల్యే పనితీరుతో హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు

### ప్రజల పద్దతులు కల్పన కోసం నిరంతరం కృషి చేస్తా....

### మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్

పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండి సుఖ సంతోషాలతో జీవించాలనే ఉద్దేశంతో విద్య వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గారి ప్రత్యేక తర్వాత మెదక్ ప్రభుత్వ ఆస్పత్రిలో పరికరాల కోసం 3కోట్ల 17 లక్షల 80వేల 979 రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ప్రతిక్షణం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నానని అన్నారు. నియోజవర్గ ప్రజలకు మంచి వైద్యం, విద్య అందించాలనే ఉద్దేశంతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాలు ఇతర అవసరాలకు కోసం విధులుమంజూరు చేయించడం జరిగిందని అన్నారు. తనను నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి నేటి వరకు ప్రజల సంక్షేమమే ధ్యాయంగా పనిచేస్తూ ముందుకు వెళు తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తాను గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నానని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం కోట్ల నిధులు రూపాయలు నిధులు మంజూరు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోతున్న రోహిత్ రావు ను ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అవసరమైన పనులు చేసేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి గారి కృషితో నియోజవర్గాన్ని రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు సంపాదించే విధంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రజల అన్న దండలతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చూపుతానని అన్నారు. అనునిత్యం పేదలకు వైద్య, విద్య అందిస్తానని ఎన్నో సమావేశాలు చెబుతూ అదే అదే రీతిలో వైద్య, విద్య అందించి దానిని అమలుకు అనునిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ను ప్రజలు అభినందిస్తున్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు





మహనీయుల ఉత్సవాలకు దళిత ఉద్యమకారులను ఆహ్వానించకుండా, దళిత వర్గాల పట్ల వివక్ష చూపెడుతూ అవమానించినందుకు స్థానిక ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి రెడ్డిని సస్పెండ్ చేయాలని =ఐూ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది... -దళిత సంఘాలు...ఈ ఏప్రిల్ నెల మాసంలో ప్రభుత్వం నిర్వహింస్తున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,జ్యోతిరావు పూలే, బి.ఆర్. అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహింస్తున్న...అనంతరం అఖిలపక్ష నాయకులు దీ=ూ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య వీ=ూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ దీజూ జిల్లా కాన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ గార్లు మాట్లాడుతూ...కానీ శాలిగౌరారం మండలంలో కేంద్రంలో మహనీయుల ఉత్సవాలకు వీ=ూ మరియు దళిత సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కనీసం స్థానిక ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి రెడ్డి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని తన కార్యాలయంలో కూడా నిర్వహించకుండా తమ సిబ్బందికి కార్యక్రమం చేయాలని చెప్పలేదు అంటే ఎంపీడీఓకి మహనీయులు అన్న దళిత సంఘాలు అంటే వివక్ష చూపెడుతుందో అనడానికి ఇది నిదర్శనం...గతంలో ఇక్కడ ఎంపీడీఓ ఉద్యోగం చేసిన వాళ్లు మహనీయులు ఉత్సవాలు ఒక మూడు రోజుల ముందు సమాచారాన్ని తెలియజేసేవారు కానీ ప్రస్తుతం ఉన్న ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి సమాచారం ఇవ్వకుండా దళిత ఉద్యమకారులను అవమానీచడం జరుగుతుంది...తన కార్యాలయంలో ఏదైనా సమస్యపై దళిత నాయకుడు, ప్రజాప్రతినిధి, లేక తన కార్యాలయంలో పనిచేసే దళిత అధికారి వెళ్ళాలన్న గంటల తరబడి బయట నిలబెట్టింది నిజం కదా తన ఛాంబర్ లో తన కులానికి చెందిన వాళ్లు పోతే వాళ్లు కూర్చోవడానికి కుర్చీలు ఉంటాయి దళిత వర్గానికి చెందిన ఉద్యమకారులకు ప్రజాప్రతినిధులు పోతే కూర్చులు ఉండవు వీూఐూ జ్యోతిలక్ష్మి రెడ్డి గారు మహనీయులను దళిత ఉద్యమకారులను అవమానపరిచినందుకు ఈరోజు శాలిగౌరారం మండలానికి విచారణ పేరుతో విచ్చేసిన నల్లగొండ జిల్లా =ఐూ,గారికి మరియు ఐూ గారికి వినతిపత్రం అఖిలపక్షం ఆధ్వర్యంలో అందజేసి తక్షణమే వీూఐూ పై చర్యలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో వీ=ూ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ సీనియర్ నాయకులు బట్ట శ్రీను మాదిగ మండల నాయకులు మాచర్ల ప్రతాప్ మాదిగ బాకి వెంకటయ్య మాదిగ మాగి నాగయ్య మాదిగ దేవరకొండ జానయ్య బట్ట చిన్న సైదులు మాదిగ తాటిపాముల నర్సింహ్మా రాచకొండ గణేష్ మాదిగ బట్ట రఘు జానయ్య మోష, మాచర్ల నాగరాజు, బోడ రాజు మాచర్ల నరేందర్ గుండ్లపల్లి యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా.. ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారు జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ గారు ఆధ్వర్యంలో 14వ తారీఖున అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు కుక్కల రాములు మాదిగ గారికి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగినది ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించుకునే విషయమై ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల సమస్యలపై ముందుండి పోరాడిన వ్యక్తి ఎన్నో సమస్యలపై ముందుండి నిలబడిన వ్యక్తి మన కుక్కల రాములు గారికి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది కుక్కల రాములు గారు జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గార్ల కు దళిత రత్న అవార్డు ఇప్పించినందుకు శుభాకాంక్షలు తెలియజేసినారు ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు అందరికీ ఉద్యమాలస్కారాలు తెలియజేసినారు ఖమ్మం జిల్లా కమిటీ తరపున కుక్కల రాములు మాదిగ గారికి



దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా అధ్యక్షులు వెచ్చు వెంకటేశ్వర్లు మాదిగ సీనియర్ నాయకులు పొట్ట పింజిరా వెంకటరత్నం మాదిగ మహిళా మండలి అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి పాలే నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## బైక్ ర్యాలీ, మానవహారం

## మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ, జిల్లా అధికారులు

నిజామాబాద్, ఏప్రిల్ 15 :అన్వేషనేత్రం ప్రతినిధి

రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో



అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర రవాణా, బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అరైవ్ అలైవ్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నిజామాబాద్ నగర పర్యటనకు బుధవారం








విచ్చేసిన రాష్ట్ర రవాణా, బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో నిజామాబాద్ చేరుకున్న మంత్రిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో పాటు అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, ఇతర జిల్లా అధికారులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి పోలీసు బందోబస్తు మధ్య కాన్వాయ్ ద్వారా మంత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్దకు చేరుకున్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కోసం చేపట్టిన బైక్ ర్యాలీని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా వరకు చేరుకోగా, అక్కడ విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడ్డారు. జిల్లా అధికారులతో పాటు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు మానవహారంలో భాగస్వాములు అయ్యారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తామని, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. తద్వారా అనేక కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. ఎన్ని చట్టాలు నిబంధనలు అమలు చేసినా, ప్రజలలో మార్పు రానంత వరకు ప్రమాదాలను నిలువరించడం సాధ్యం కాదని అన్నారు. దీనిని గుర్తిస్తూ పోలీస్ రవాణా శాఖల ఆధ్వర్యంలో ప్రజలలో అవగాహన కల్పించడం కోసం అరైవ్ అలైవ్ పేరుతో ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్ని వర్గాల వారు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రమాదాల నివారణకు తమవంతు దోహదపడాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులను తక్షణమే స్పందించి ఆసుపత్రికి తరలించాలని, అలా కృషి చేసిన వారిని రహ్ వీర్ కింద రూ. 25 వేల నగదు ప్రోత్సాహకం ప్రభుత్వం ద్వారా అందజేయబడుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తూ, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న చింత సైదులు మాదిగ

అన్వేషనేత్రం ప్రతినిధి



హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగలకు చేసిన సేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత నాయకులకు దళితుల కోసం విశిష్ట సేవలు అందించిన వారికి దళిత రత్న అవార్డు ప్రధానం చేస్తారు. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం కేసారం గ్రామానికి చెందిన జిల్లా నాయకులుచింత సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో ఉద్యమంలో పాల్గొన్నా రు తను చేసిన సేవలు గుర్తించి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది సందర్భంగా చింత సైదులు మాదిగ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య గారు ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్ గారికి జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగకు మరియు జిల్లాలోని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రామన్నపేట పట్టణానికి చెందిన సల్ల చిన్న రామచంద్రు గారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సల్ల రాజు బేడ బుడగ జంగాల రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో సల్ల గంగయ్య సల్ల యాదగిరి సల్ల లక్ష్మణ్ సల్ల స్వామి సల్ల రమేష్ సల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రంలో ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టం




రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ నెల 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం
త్వరలో అన్ని జిల్లాల్లో రవాణా శాఖ సమీక్షలు
30 ఏండ్లుగా ఒక్క యాక్సిడెంట్ కూడా చేయని ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

## వివేక్ వెంకటస్వామి ప్రెస్ మీట్‌లో విదేశీ ఉద్యోగాలపై కీలక ప్రకటనలు

మంచిర్యాల, తేదీ:

మంచిర్యాలలోని తన నివాసంలో కార్మిక మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాతో సమావేశమై టాంకామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగావకాశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. జర్మనీ వంటి దేశాల్లో భారీగా ఉద్యోగావకాశాలు ఉన్నాయని, తెలంగాణ యువత ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జర్మనీలో ప్రతి సంవత్సరం సుమారు 5 లక్షల ఉద్యోగాల అవసరం ఉందని, అందుకు అనుగుణంగా ప్రతి ఏడాది 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏటీసీల ద్వారా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం ?4,000 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు.టాంకామ్ ద్వారా నాలుగు నెలల్లోనే జర్మన్ భాష శిక్షణ అందిస్తామని, ప్రైవేటు ఏజెన్సీల మోసాలకు గురికాకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విదేశాల్లో భారతీయులకు మంచి పేరు ఉందని, అక్కడి చట్టాలను గౌరవిస్తూ కష్టపడి పనిచేస్తారని గుర్తుచేశారు. నెలకు ?2 లక్షలకు పైగా వేతనాలు పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పటికే లక్షకు పైగా



ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెందుతుందని తెలిపారు. స్థానిక నిరుద్యోగ యువత టాంకామ్ అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు.



RNI.No. TELTEL/2010/32434
# అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# విరాట్ పై బీసీసీఐ యాక్షన్ తీసుకుంటుందా?



ఐపీఎల్ 2026లో భాగంగా వాంఖడే స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఘనవిజయం సాధించింది. అయితే ఈ గెలుపు కంటే ఎక్కువగా విరాట్ కోహ్లీ ప్రవర్తన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్‌లో 50 పరుగులతో మెప్పించిన కోహ్లీ, ఔటైన తర్వాత తన కోపాన్ని ఆపుకోలేకపోయారు. పెవిలియన్‌కు వెళ్లే క్రమంలో అతను చేసిన ఒక పని ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. ఇది కేవలం కోపమేనా లేక ఐపీఎల్ నిబంధనల ఉల్లంఘనా అనే చర్చ మొదలైంది. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బీసీసీఐ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 38 బంతుల్లో 50 పరుగులు చేశారు. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో సూర్యకుమార్ యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. అయితే తన ఆట తీరు పట్ల అసంతృప్తిగా ఉన్న కోహ్లీ, బౌండరీ లైన్ దాటిన తర్వాత తన గ్లోవ్స్ హెల్మెట్‌ను కోపంతో నేలకేసి విసిరేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. సాధారణంగా అగ్రెసివ్‌గా ఉండే కోహ్లీ, ఇలా క్రీడా సామగ్రిని విసిరేయడం ఐపీఎల్ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణించబడుతుంది. కోహ్లీ ప్రవర్తన ఇప్పుడు క్రమశిక్షణా చర్యలకు దారితీసేలా కనిపిస్తోంది. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఆటగాళ్లు మైదానంలో సంయమనం పాటించాలి. కోహ్లీ గ్లోవ్స్ హెల్మెట్ విసిరేయడం ఆర్టికల్ 2.2 నిబంధనలను ఉల్లంఘించినట్లు అవుతుంది. ఒకవేళ మ్యాచ్ రిఫరీ దీనిని తీవ్రంగా పరిగణిస్తే విరాట్‌పై జరిమానా విధించే అవకాశం ఉంది. గతంలో కూడా పలువురు ఆటగాళ్లు ఇలాంటి పనులు చేసి జరిమానాలు ఎదుర్కొన్నారు. స్టార్ ప్లేయర్ అయినంత మాత్రాన నిబంధనల నుంచి మినహాయింపు ఉండదు కాబట్టి బీసీసీఐ దీనిపై విచారణ జరిపే అవకాశం ఉంది. ఐపీఎల్ నిబంధనావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం క్రికెట్ పరికరాలను, దుస్తులను లేదా మైదానంలోని వస్తువులను దుర్వినియోగం చేయడం నేరం. వికెట్లను తన్నడం, అడ్వర్టైజింగ్ బోర్డులను కొట్టడం, డ్రెస్సింగ్ రూమ్ తలుపులను బాదడం వంటి చర్యలు ఇందులోకే వస్తాయి. కోహ్లీ హెల్మెట్ విసిరేయడం కూడా 'అబ్యూస్ ఆఫ్ క్రికెట్ ఎక్విప్‌మెంట్' కిందికే వస్తుంది. ఇది లెవల్ 1 నేరంగా పరిగణించబడుతుంది. ఇలాంటి పనులు చేసినందుకు ఆటగాళ్లకు హెచ్చరికలతో పాటు జరిమానా కూడా విధిస్తారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం లెవల్ 1 నేరం రుజువైతే సదరు ఆటగాడికి మ్యాచ్ ఫీజులో 10 శాతం నుంచి 25 శాతం వరకు జరిమానా పడే అవకాశం ఉంది. అంతేకాకుండా ఒక డెమెరిట్ పాయింట్‌ను కూడా కేటాయిస్తారు. కోహ్లీ వీడియో ఆధారంగా రిఫరీ చర్యలు తీసుకుంటే మ్యాచ్ ఫీజులో కోత పడటం ఖాయంగా కనిపిస్తోంది. సాధారణంగా ఇలాంటి విషయాల్లో మ్యాచ్ రిఫరీదే అంతిమ నిర్ణయం. కోహ్లీ ఉద్దేశపూర్వకంగా చేశారా లేక ఆవేశంలో జరిగిందా అనే కోణంలో విచారణ జరగనుంది. వివాదాల సంగతి పక్కన పెడితే, ఇదే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఒక అరుదైన రికార్డును చేరుకున్నారు. ముంబయి ఇండియన్స్‌పై ఐపీఎల్, ఛాంపియన్స్ లీగ్ కలిపి 1000 పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సృష్టించారు. ఈ మ్యాచ్‌కు ముందు అతనికి 20 పరుగులు అవసరం కాగా, కేవలం 11 బంతుల్లోనే ఆ మార్కును చేరుకున్నారు. ప్రస్తుతం ముంబయిపై కోహ్లీ ఖాతాలో 1030 పరుగులు ఉన్నాయి. కేఎల్ రాహుల్ (977), శిఖర్ ధావన్ (901) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. తన ఫేవరెట్ టీమ్‌పై కోహ్లీ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. మరోవైపు ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 18 పరుగుల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మూడవ స్థానానికి చేరుకుంది. ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్ అర్ధశతకాలతో రాణించడంతో ఆర్సీబీ 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. ముంబయి ఆటగాళ్లు పోరాడినా లక్ష్యం పెద్దది కావడంతో ఓటమి తప్పలేదు. ఆర్సీబీకి ఇది మూడవ విజయం కావడం విశేషం.

# హార్థిక్ పాండ్యకు లక్షల్లో జరిమానా..

వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన పోరులో ముంబై ఇండియన్స్ జట్టు అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ప్రస్తుత సీజన్‌లో 20వ మ్యాచ్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడిన ముంబై, 22 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. గతేడాది విజేతగా నిలిచిన బెంగళూరు జట్టు అద్భుత ప్రదర్శనతో ఈ సీజన్‌లో తన మూడవ విజయాన్ని నమోదు చేయగా, ముంబైకి ఇది వరుసగా మూడవ పరాజయం. సొంత మైదానంలో ఎదురైన ఈ ఓటమి జట్టు ప్రతిష్టను మసకబార్చింది. ఈ ఘోర పరాజయం తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు మరో చేదు వార్త అందింది. నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయడంలో విఫలమైనందుకు (స్లో ఓవర్ రేట్) భారత క్రికెట్ నియంత్రణ మండలి అతనిపై కఠిన చర్యలు తీసుకుంది. ఐపీఎల్ క్రమశిక్షణ నియమావళి ప్రకారం, ఒక మ్యాచ్‌లో ఓవర్ల వేగాన్ని పాటించకపోతే జట్టు కెప్టెనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ మేరకు హార్దిక్ పాండ్యాకు 12 లక్షల రూపాయల జరిమానా విధిస్తున్నట్లు నిర్వాహకులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. కేవలం ఓటమి మాత్రమే కాకుండా, హార్దిక్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు కూడా విమర్శలకు దారితీశాయి. అనుభవజ్ఞుడైన బౌలర్ శార్దూల్ ఠాకూర్‌ను పది ఓవర్ల తర్వాత రంగంలోకి దించడంపై క్రీడా విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. శార్దూల్ తన మొదటి ఓవర్‌లోనే వికెట్ తీసి సత్తా చాటినప్పటికీ, అతనికి ఆలస్యంగా బౌలింగ్ ఇవ్వడం వల్ల ప్రత్యర్థి జట్టు భారీ స్కోరు సాధించే అవకాశం లభించింది. సోషల్ మీడియాలో సైతం అభిమానులు హార్దిక్ కెప్టెన్సీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. క్రికెట్ నిబంధనల ప్రకారం, పరిమిత ఓవర్ల మ్యాచ్‌ల్లో 20 ఓవర్లను ఒక నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి. ఒకవేళ నిర్ణీత సమయం దాటినప్పటికీ ఓవర్లు పూర్తి కాకపోతే, అది క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా పరిగణిస్తారు. ఆదివారం నాటి మ్యాచ్ ముగియడానికి సాధారణం కంటే ఎక్కువ సమయం పట్టడంతో ప్రేక్షకులు కూడా ఇబ్బంది పడ్డారు. అందుకే తొలి తప్పుగా పరిగణిస్తూ హార్దిక్‌కు ఈ జరిమానా విధించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# బాలకృష్ణ, గోపీచంద్ కాంబో..థమన్ మ్యూడిజక్ డైరెక్టర్‌గా ఫిక్స్

నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రంపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే అనౌన్స్‌మెంట్‌తోనే హైప్ క్రియేట్ చేసిన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు మ్యూజిక్ పనులతో మరో అడుగు వేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్ ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ ప్రారంభించారు. తాజా సమాచారం ప్రకారం, రెండు ట్యూన్స్‌ను పూర్తిచేసిన థమన్, వాటిలో ఒక సాంగ్‌కి ప్రముఖ లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్‌తో పాట రాయించినట్టు తెలుస్తుంది. ఈ సాంగ్‌ను హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో గ్రాండ్‌గా చిత్రీకరించేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ సాంగ్ షూట్ పూర్తయ్యిన వెంటనే అక్కడే ఒక కీలక యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా చిత్రీకరించనున్నట్లు సమాచారం. భారీ సెట్స్, విజువల్ గ్రాండియర్‌తో ఈ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బాలకృష్ణను ఒక రాజుగా చూపించగా, హీరోయిన్‌గా నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు సంకేతాలు ఇచ్చారు. దీంతో ఇది ఒక పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటికే బాలయ్య?నయనతార కాంబినేషన్ ప్రేక్షకులను పలుమార్లు మెప్పించింది. వీరిద్దరూ కలిసి నటించిన సింహా, శ్రీరామ రాజ్యం, జై సింహా చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు మరోసారి ఈ జోడీ తెరపై కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మాత సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కథ, సెట్స్, యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేకంగా ఉండబోతున్నాయని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, బాలయ్య–గోపీచంద్ మలినేని కాంబోలో వస్తున్న ఈ పీరియాడిక్ మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతుండగా, త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి.

# భరతవర్ష్ మూవీతో వస్తోన్న గోపీచంద్

యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్టు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందట. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని, మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది.

# రణబాలి సెట్స్‌లోకి అడుగుపెట్టిన విజయ్ దేవరకొండ, రష్మిక

'రణబాలి' చిత్రంతో జంటగా ప్రేక్షకుల్ని అలరించనున్నారు విజయ్ దేవరకొండ – రష్మిక. వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న ఈ సినిమాని రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కోసం విజయ్ – రష్మిక తిరిగి సెట్‌లోకి అడుగు పెట్టారు. ఈ ఇద్దరూ వైవాహిక బంధంలోకి అడుగు పెట్టాక కలిసి సెట్‌లోకి రావడం ఇదే తొలిసారి కావడంతో చిత్ర బృందం వారికి స్వాగతం పలికి.. కేక్ కట్ చేయించింది. 1854 – 1978 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని ముస్తాబు చేస్తున్నారు. విజయ్ దీంట్లో టైటిల్ పాత్ర పోషిస్తుండగా.. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక నటిస్తోంది. ఈ సినిమా సెప్టెంబరు 11న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: అజయ్ – అతుల్, ఛాయాగ్రహణం: నీరవ్ షా.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434